

# శివరావు శోభనం

గుత్తుల భాస్కరరావు

శివరావు కథ చెప్పుకుంటే తీరదు.

జీవితంలో ఆ ముచ్చట కూడా తీరిపోయింది. ఆకాశమంత పందిరి భూదేవంత అరుగు వెయ్యకపోయినా వైభవంగా పెళ్ళిచేశారు తల్లితండ్రులు

ఆరోజే శోభనం—

ఎన్నాళ్ళనుంచో ఎదురుచూసే క్షణాలు చేరువయ్యేక్షణంలో ఒక దుర్వార్త వినాల్సి వచ్చింది

తను తాళికట్టిన సీతామహాలక్ష్మి... శోభనానికి సిద్ధమై అర్థాంగి కాబోతున్న తరుణంలో... చల్లగా చావెక్కింది యింతకంటె దారుణమైన షాక్ ఏమైనా ఉంటుందా? అతని నవనాడులు క్రుంగి పోయాయి పగవాడికి కూడా రాకూడని ఆటంకం వచ్చింది.

తొలిరేయిమీద పుట్టెడు ఆశలు పెంచుకుని— పాతికేళ్ళ యవ్వనాన్ని

పడుతూ లేస్తూ ఈడ్చుకొచ్చాడు ఏనాడూ అద్దదార్ల మొహం చూడకుండా వివాహానంతరం యిల్లాలికే సంక్రమింప చెయ్యాలనుకున్న మగసిరి ఆ రాత్రికి అడవికాచిన వెన్నెలయింది.

శివరావుకి ఆ సమయంలో కామే శాన్ని కౌగలించుకుని బావురుమనా లని పించింది కొంచెందూరంలో వాలు కుర్చీలో కూర్చున్న కామేశం కళ్ళతోనే వారించాడు చూపులతో సముదాయిం చాడు. శివరావు నిలదొక్కుకోలేక పెద్దలు విస్తుపోయేలా చివాల్న లేచి అలనికి కేటాయించిన గదిలోకి విసు రుగా వెళ్ళిపోయాడు

టేబిల్ మీద పూలబుట్టని గదిమూలకి విసిరికొట్టాడు. బోలెడు ఖరీదుపెట్టి కొనుక్కున్న 'ఫన్టనైట్'సెంటుసీసాని నేల కేసి కొట్టాడు. కొన్నాళ్ళవరకూ పిల్లా జెల్లా లేకుండా హాయిగా దాంపత్య జీవితం అనుభవించాలని— కూడా తెచ్చుకున్న కుటుంబనియంత్రణ లిటరే చర్ ని చించి పారేశాడు.

వెనక కామేశం వచ్చాడు తలుపులు దగ్గరగా వేశాడు. మిత్రుని చేతులు పట్టుకుని మెత్తగా అనునయంగా నొక్కాడు శివరావు కళ్ళు నీటి బుంగ లయ్యాయి స్నేహితుడి చేతుల్లో వాలి పోయి "ఒరే కామం!" అంటూ విల విల్లాడిపోయాడు కామేశం అతనికి గురువు మిత్రుడు అప్పుడు అన్నీను. పెళ్ళితో మిత్రులంతా నిష్క్రమించినా ...కామేశాన్ని శోభనం వరకూ ఆపాడు అందుకే.

"ఊరుకోరా ఏమిటీ బేలతనం. మొద టిరాత్రి భర్త దాంపత్య జీవితానికి పనికిరాడని తెలుసుకున్న భార్యలా ఉంది నీ ఏడుపు."

"నీకలానే ఉంటుంది నా స్థితిలో ఉంటే తెలుస్తుంది"

"ఏమిట్రా నీ స్థితి యిక జీవితాంతం శోభనం జరగనట్టే బాధపడ్తావే? అష్టరాల్, మూఢ్రోజులు ఎంతలో గడు స్తాయి..."

"కామం అదికాదురా ఇది ఆ అమ్మాయి నాటకం అనిపిస్తోంది యివి డ్యూ డేస్ అని వాళ్ళకి తెలీదూ? మందులు వాడాలని తెలీదూ?"

"సరే నాటకమనుకుందాం ఏం సాధించాలని"

"ఏముంది గారంటీగా ఎవడ్నో ప్రేమించి ఉంటుంది పెళ్ళికి బలవంతాన కూచుంది గానీ... ఆపైన తతంగం జరగకూడదని నిశ్చయించుకుంది. అందుకే వెలుపల ఉన్నట్టు డిక్లేర్ చేసి నిరసన ప్రకటిస్తూంది" అని అక్కసు వెళ్ళగక్కాడు

కామేశం, "ఛి వెర్రిమొర్రి ఆలోచ నలు పెట్టుకోక ఒళ్ళు నిలదొక్కుకో" అన్నాడు

"అంటావు వాడికేం భగ్నమయింది

నా శోభనం ఒక్కుమండేది నాకు మొద
ట్నుంచీ ఆమె వాలకం అనుమానంగా ఉంది తలబిరుసుతనం... ఆ వల్ల మాలిన మౌనం... ఉలుకూ పలుకూ లేని వాలకం .. అపుడపుడూ కంట తడిపెట్టడం— చిన్నతనం అమాయకత్వం— పోన్లే తల్లిదండ్రులమీద మమకారం అని సరిపెట్టుకుందామంటే ఉంది ఉంది మరో భావం కలుక్కుమనేలా ప్రవర్తిస్తూంది" శివరావు తలపోసాడు

ఇంత ఉక్రోషపడ్డాడు గానీ కామేశం ధోరణి సమీక్షించి మరో కోణంలోంచి ఆలోచిస్తే నీచంగా ఊహించబుద్ధికాలేదు అతనికి. ఎంతైన తాళికట్టిన భార్య

శివరావుగుండె రాయి చేసుకుని ఆ రాత్రికి రాత్రే కామేశంతో తిరుగు ప్రయాణమయ్యాడు జరిగిందానికి విచారిస్తున్నట్టు మొహంపెట్టి మావగారు "త్వరలో ముహూర్తం పెట్టించి ఉత్తరం వ్రాస్తాను బాబూ" అంటూ బండెక్కించారు

అలా అన్నారుగానీ పంచాంగాలు తిరగేయించినట్టు సరిపడే ముహూర్తాలు లేవన్నట్టు వారం తర్వాత ఉత్తరం వ్రాస్తారు.


శివరావుకి నరనరాన మంట బయలుదేరింది "ముహూర్తమా ? మట్టిశెడ్డలా ! పెళ్ళికి ముహూర్తం ! శోభనానికి ముహూర్తం ! నా మకరణానికి ముహూర్తం !... చావుపుట్టుకలకి తప్ప యిలా అర్థమైన తద్దినాలకి ముహూర్తాలు" అంటూ విసుక్కున్నాడు...తన శోభనం విషయం వచ్చేసరికి శివరావుకి యిలా— ముహూర్తం' మీద 'ద్వేషాభిప్రాయం' ఒకటి ఏర్పడింది

నెలలా— తీసుకెళ్ళాలని మావగారు వచ్చారు. 'సరే అదీ చూద్దామ'ని ఆయన వెంట బయలుదేరాడు శివరావు కామేశం వీడ్కోలిస్తూ హితవుచెప్పాడు "ఆ అమ్మాయిదగ్గర సున్నితంగా ప్రవర్తించు జీవితంపొడుగునా తోడు నిలిచే మనిషి అనవసరంగా ఆమె హృదయాన్ని గాయపరచకు" అని శివరావుకి ఒంటబట్టలేదు

మావగారింటికి చేరి ఒక గదిలో సెటిలయింతర్వాత 'కాఫీగ్లాసు పుచ్చుకుని ఒంటరిగా వచ్చింది సీత గది తలుపులు బార్లా తీసి ఉన్నాయి గుమ్మం అవతల కొన్ని మానవాకారాలు తచ్చాడుతూ పొంచికాస్తున్నాయి. శివరావు ఆమె ఉనికి తెలిసీ... కంటికొసల్లోంచి కూడా చూడలేదు

ఆమె ధైర్యంచేసి దగ్గుతెర వెలిబుచ్చింది

"ఊఁ ! గ్లాసు అక్కడపెట్టు" అన్నాడు అనేసి మొహం తిప్పేసుకున్నాడు. తిప్పుకునేంతలో ఆమె కొంచెం బాధపడినట్లు గమనించాడు అయినా లెక్కచెయ్యలేదు ఆమె గ్లాసు




బల్లమీద ఉంచలేదు

"నీకాక్కాదూ చెప్పేది ? గ్లాసు అక్కడ పెట్టి వెళ్ళు" అన్నాడు ఓరగా చూస్తే... ఆమె కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి అంతలోనే అభిమానంకొద్దీ అవి ఆవిరై పోయాయి

'మీదగ్గర్నుండి ఉత్తరాలు రాన ప్పుడు ఊహించా- చాలా కోపంగా ఉన్నారని సిగ్గువిడిచి నేను రాసినదానికి మీరు జవాబివ్వకపోయేసరికి నా ఊహ బలపడింది చెప్పండి... నా తప్పే విటో,... సరిదిద్దుకుంటాను," అంది

"ముందు తలుపులు వేసిరా, చెబు తాను" అన్నాడు కోపంగా

"నాకా అర్హత లేదు ..ముత్తైదువలు గదిలోకి తోసి తలుపులు మూసిందాకా ఆగాలి" అంది తలవంచుకుని

"ఆహా ఎంత చమత్కారం "

"అదే అడుగతున్నా యింకా ఎంత కాలం వేచి ఉండాలి?"

"నన్నేంచెయ్యమంటారుచెప్పండి... ఆ రోజు నా దురదృష్టం అలా ముంచు కొచ్చింది పావిష్టిదాన్ని ఆ తరవాత మనకు సరిపడ్డా ముహూర్తాలు రాలేదు. రాబోయేది ఆషాఢం..అనలువీలుపడదు "

"అవును ఆషాఢం, తరవాత మూఢం ఆపైన నా శ్రాద్ధం" అంటూ సాగదీసాడు

సీత కిసుక్కున నవ్వింది

'స్టాపిట్' గొంతు పగలదీసుకుని అరి చాడు నవ్వడం ఆపి స్థాణువైపోయింది

"యిష్టంలేదని ఒక్కమాట చెప్పక పోయావూ? ఎందుకు నా బ్రతుకు బండలు చేసావు ? ఎవడు వాడు? వాడ్నే చేసుకో లేకపోయావా? వాడి కర్పించిన శరీరం నేను తాకకూడదనా శోభనం ఎగ్గొ ట్టావు ? ఆషాఢం... గాడిద గడ్డంటూ యింకా పొడిగించాలని చూస్తున్నావు ఎందుకీ ఆత్మవంచన ?"

సీత కళ్ళలో నీళ్ళవాగు పుట్టింది

"ఈ పళంగా చచ్చిపోతాను కట్టైని తీసుకెళ్ళి ఏ డాక్టరు దగ్గరైనా పరీక్ష చేయించుకోండి కన్నెనోకాదో తేల్చు కోండి. నిజం రుజువవుతుంది. నా శవం కూడా మీకు మిగులుతుంది" అనేసి గిరుక్కున వెనక్కి తిరగబోయింది

శివరావుకి కాళ్ళు చేతులు ఆడలేదు గుండె బేజారెత్తింది తన నీచపు బుద్ధికి సిగ్గుపడాలన్నా వ్యవధిలేదు ఒక్క ఉరుకులో గుమ్మం చేరుకుని అడ్డంగా నిలబడ్డాడు

ప్లేటు ఫిరాయించి ఫెళ్ళున నవ్వ సాగాడు

సీత ప్రశ్నార్థకంగా చూసింది

' మొత్తానికి సాధించాను," అంటూ మళ్ళీ మళ్ళీ నవ్వాడు

"నా మనసూ నేనూ పందెం వేసు కున్నాం నీ కళ్ళలోంచి నీళ్లు తెప్పించ గలనని నేనూ... లేనని నా మనసూ పందెం వేసుకున్నాం నాటకమాడి నేనే గెలిచాను" అని నవ్వాడు

సీత కళ్ళు తుడుచుకుంటూ "భ లొత్తిగా అదేం వేళాకోళమండీ?" అంటూ చిన్నబుచ్చుకుంది

"అవునూ . నీకు వ్రాసింది... ఒక ఉత్తరమేనచకో అందలేదూ?" నాలుక్కి నరం లేదంటారు... ఉందో లేదో తెలీదుగాని చిన్న అబద్ధమాడాడు

"ఊహు అందలేదు "

"మరి హోస్టల్ డిలేకి నాదా బాధ్యత? అందుతుందిలే, నీకు కొడుకుపుట్టి... కొడుక్కి కొడుకు పుట్టి కులుకుతున్న పుడు— అఫ్కోర్స్ కొంచెం ఆలస్య మవుతుంది "

"పొండి" అంటూ ఎర్రబడిన మొహం దించుకుంది

"పొండి అంటూ నీ యిష్టంవచ్చినట్టు పిల్లల్ని కనేస్తే నేను ఒప్పుకోను మనం నాలుగు వసంతాలైనా ఒంటరిగా గడ పాలి. ఈ మధ్యకాలంలో మాధుర్యం అనుభవించాలి— ఆ తరవాతే పిల్లలు ? తెల్సిందా" శివరావుకి ఎక్కడలేని కవిత్వం పుట్టుకొచ్చింది సిగ్గుతో ఎర్రగా కమిలిన మొహంతో— చల్లారి పోయిన కాఫీని వెచ్చబెట్టుకు రావాలని వెళ్ళిపోయింది

ఆ రాత్రికి సీతకి జ్వరం **తగిలింది.** తనవల్లేనని తోచి శివరావుకి భయం వేసింది మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ అడుగు ముందుకు పడని నడకతో సీత పడక చేరి పరామర్శిం చాడు

"నా గొడవవల్లేగా నీకు జ్వరం వచ్చింది?"

"అదేం కాదండి—వట్టినే కొంచెం టెంపరేచర్ వచ్చింది "

"ఊహు—నాకు తెలుసు "

"అప్పుడప్పుడు మీ మాటలు స్ఫురించి ఉలిక్కిపడ్తున్నా— ఏడుపూ

వస్తూంది— ఏమండీ అలా ఎప్పుడూ అనరుగా "

"ఛ, ఛ— యింకెప్పుడూ అలాంటి వేళాకోళం ఆడను సీతా ''

"మీరేం కంగారుపడకండి ఉద యానికి జ్వరం సర్దుకుంటుంది "

కిటికీలోంచి చాటుగా కనిపెడ్తూన్న సీత మఱదలు— శివరావుకి వినబడేలా అంది "జ్వరం తగిలిందంటే తగలదూ? వయసెటువంటిది? మూడుముళ్ళు వేసాక యింకా మూఢాలు వర్జ్యాలు ఏవిటమ్మా మూడడుగుల దూరంలో మగడుండి ఏం లాభం? సముద్రంలో మంచినీళ్ళ కొరతలా!"

శివరావు కాలుకాలిన పిల్లిలా తన గదికి వెళ్ళి పడుకున్నాడు

మర్నాటికి సీతజ్వరం తగ్గిపోయింది. మూడోనాటికి సీత కొత్త అందాలు విర జిమ్ముతూ వింతకళ పుంజుకుంది 'జ్వరం అందాన్ని రెట్టించడానికే వచ్చిందా' అనిపించేలావుంది— శివ రావుకి

అతనిలో మళ్ళీ రగడ ప్రారంభ మయింది —పెద్దవాళ్ళని ఖాతరు చేయ కుండా సీతని సొంతం చేసుకోవాలనే కాంక్ష పుట్టిం- అది ఉండేకొద్దీ పెరు గుతూ వచ్చింది కట్టుబాట్లని తెంచుకుని సీతను దొ మకోవాలని ఆరాటం ఎక్కు వయింది మరి శోధనం చూస్తే దరిదా పుల్లో లేదు— ఎలా? ఎలా? అని ఆలోచించసాగాడు

ఆ సాయంత్రం ఇల్లంతా ఊళ్ళో కళామందిరంలో భరతనాట్యం ప్రోగ్రాం చూట్టానికి తరలివెళ్ళింది— సీతా, శివ రావు, గోపీ తప్ప గోపీ-సీత తమ్ముడు. గోపీకూడా భరతనాట్యానికి వస్తానని పేచీ పెడితే సీతవాళ్ళమ్మ వాడికి కొంత బక్షీసిచ్చి అక్కనూ బావనూ చూస్తుండ మని చెవిలో హెచ్చరించింది ఆ కాప లాకి అర్థం వాడికి తెలియకపోయినా డబ్బుకి లొంగిపోయి సరేనన్నాడు

గోపీ శివరావుకి ఎదురుగా కూర్చొ న్నాడు మరోగదిలో సీత ఏదో పుస్తకం తిరగేస్తూంది

శివరావు గోపీని కదిపాడు "మీ అమ్మగారెంత యిచ్చారు?"

గోపీ "రూపాయి"

శివరావు "ఎందుకు"

"ఏమో తెలీదు మీరెక్కడుంటే అక్కడుండమంది "

"మీ యింట్లో నేను కన్నం వేస్తానని ఆవిడకి భయమా?"

"ఏమోమరి మా అమ్మ వచ్చాక కనుక్కుంటా "

"కొంపతీసి అడిగావ్ గానీ— చూడూ నేను నీకు ఐదురూపాయలిస్తా "

"ఎందుకు బావా?"

"మంచి సినిమా చూసిరా మిగతా డబ్బులు ఖర్చుకి ఉంచుకో "

గోపీ చిక్కుకున్నాడు చిత్రంగా కళ్ళు పెద్దవి చేశాడు. అంతలోనే బుంగ మూతి పెట్టి "మరి అమ్మకి చెప్ప కూడదు సుమా" అన్నాడు.

''ఒట్టు చెప్పను' అని ఐదు నోటు తీసి వాడి జేబులో ఉంచాడు గోపీ నమ్ర తగా బైటకి వెళ్ళిపోయాడు

సింహద్వారం మూసి— మూసిన తలుపులకి చేరబడి హాయిగా నిట్టూర్చాడు శివరావు 'పాపం సీత అమాయకంగా చదువుకుంటూంది— తమ్ముడు ఉన్నాడన్న ధైర్యంతో' అనుకున్నాడు అతను సీత గదివైపున నడిచాడు.

సీత టేబిల్ లైటు కాంతిలో పుస్తకం తిరగేస్తూ— వెల్తురు ముద్దలా ఉంది శివరావు ఒకక్షణం మౌనంగా ఆమెని చూశాడు జెళ్లో దవనం తురుముకుందని కాదు, కళ్ళనిండా కాటుక దిద్దుకుందని కాదు, తాంబూలంవల్ల పెదాలు ఎరుపెక్కాయని కాదు, ఎలాగైనా సీతది విలక్షణమైన అందం

గుమ్మానికడ్డంగా నిల్చుని 'సీతా' అన్నాడు తన కంఠధ్వని తనకే మరోలా తోచింది సీత చటుక్కున పుస్తకం మూసి లేచి నిల్చుం

"అన్నట్టు నువ్వు ప్రోగ్రాంకి వెళ్ళ లేదేః"

"కొత్త పెళ్ళికూతుర్నట దిష్టి తగుల్తుందట అమ్మదంతా చాదస్తం బైటకి తిరగనివ్వడంలేదు "

"అదేంకాదు మరో ముఖ్యమైన పాయింటు ఉంది ఇద్దర్నీ యింట్లో బంధించడంలో ఉద్దేశ్యం వేరేఉంది "

"ఊరుకోండి ఏవిటా మాటలు అంత అనాచారపు పనులు మా యింటా వంటా లేవు. ఆ ఉద్దేశ్యమే అయితే— గోపీని మన మధ్య ఎందుకు ఉంచుతారు ః"

నడుంమీద చేతులుంచుకుని విరగబడి నవ్వాడు. "ఇంకెక్కడ గోపీ"అని అరిచాడు

సీత భీతి చెంది ''గోపీ''అని గట్టిగా కేకవేసింది జవాబులేదు శివరావు సీత దగ్గరికి నడిచాడు. ఆమె వెనక్కి తగ్గుతూంది ఈ సన్నివేశంలో శివరావు పాలిష్డ్ విలన్‌లా సీత దుర్మార్గుడి పాల పడ్డ హీరోయిన్లా అయిపోయారు గోడ తగిలి ఆగిపోయింది సీత

రెండు చేతులూ ఎత్తి "ఏవండీ మీకు దణ్ణంపెడతాను కొంచెం ఓ పి క పట్టండి ముహూర్తం పెట్టేవరకూ యిది న్యాయంకాదు ''

"ఏవిటి ఓపిక ! నా బొంద ఓపిక ! పెళ్ళయాక ఓపిక ఏవిటి ః'' సీత గోడని ఒరుసుకుంటూ కుప్పలా అతని పాదాలముందు వాలిపోయింది 'మీ పాదాలు పట్టుకుంటా వదలండి ప్లీజ్ " వంగి "ఇది నీ చోటుకాదు రా" అంటూ లేవనెత్తి అక్కున చేర్చుకున్నాడు. గింజుకుంటున్న సీతని అణచిపెట్టి— అతికష్టంమీద అందుబాటులో నున్న



టేబిల్‌లైటు స్విచ్చి తీసేసాడు

మరునాటిరోజు పెట్టే బేడా సర్దుకుని యింటికి తిరుగుముఖం పట్టాడు—శివరావు

ఆ నెల గడిచింది

ఆషాడం వచ్చింది

అదీ గడిచింది

శ్రావణమాసం చివర్లో సీతనుంచి లెటరొచ్చింది.

“ప్రియమైన శ్రీవారికి—

సీత నమస్కరించి వ్రాయునది ఈ శనివారం మన శోభనం ఏర్పాటయింది. మా నాన్నగారి దగ్గర్నుంచి యివాళో రేపో మీకు అఫీషియల్ ఇన్విటేషన్ వస్తుంది

మీ — సీతామహాలక్ష్మి.

శివరావు ఎగిరి గంతేసాడు. ఇదీ శోభనం అంటే- అచ్చమైన శోభనం ఆ రోజు జరిగింది శోభనం కాదు. చట్టుబండలు కాదు స్పష్టాస్పష్టమైన అనుభవం అడుగడుగునా అభ్యంతరాల మధ్య— భయంతో గుండెదడతో చల్ల

ఐడి తడిసి ముద్దయిపోయిన సీత శరీరం మీద జరిపిన ఘోరమైన కిరాతకమైన దాడి ఆనాడు సీత సిగ్గుపడలేదు. మల్లెపూలు లేవు. పట్టుపరుపు లేదు—పెళ్లికి ముందు కాలుజారినదానిలా సిగ్గుపడింది సీత చివర్న ఒళ్ళో తల పెట్టుకుని చాలాసేపు ఏడ్చింది తనకి చిరాకు పుట్టింది— కొత్తలో కాల్చినంతసేపూ కాల్చి అసంతృప్తి మిగిల్చిన సిగరెట్టు పీకని కసిగా నేలకేసి కొట్టినట్టు— "ఛీ నాన్సెన్స్," అనుకున్నాడు— ఆఖర్న సీతని చూసి

మళ్ళీ యిన్నాళ్ళకు జీవితంలో కొత్త వెలుగు సీతని సౌమ్యంగా చేరదీయాలి. హాయిగా కబుర్లు చెప్పాలి మధురమైన దాంపత్య జీవితం గడపడానికి యిద్దరూ ప్లాన్ వేసుకోవాలి

ఆ రోజు రానే వచ్చింది.

ఆ మధురక్షణాలు చేరువయ్యాయి.

విశాలమైన శోభనం గదిలో పట్టు పానుపుమీద పూల తోరణాల మధ్య సెంటు వాసనల్లో అగరుధూమాల్లో ఉక్కిరి బిక్కిరవుతున్న తరుణంలో అమ్మలక్కలు సీతను గదిలోకి తోసి తలుపులు దభీమని వేసుకున్నారు

గదిచుట్టూ మానవాకారాలు తచ్చాడుతున్నట్లు ఆడ నవ్వులు వినిపించాయి.

సీత తలుపుదగ్గరే సిగ్గుతో కుంగిపోయి ఉంది

"అబ్బా ఏం సిగ్గు యింకా ఎందుకు సిగ్గు" అనుకుని శివరావు లేచి దగ్గరగా వెళ్ళాడు ఆమె చుబుకం వేలితో పైకెత్తి ''విఘ్నేశ్వరుడి పెళ్ళికి వేయి ఆటంకాలన్నారుగానీ— మన శోభనానికి కోటి ఆటంకాలు అనవల్సింది" అన్నాడు

సీత నవ్వింది

''సీతా యిన్నాళ్ళకి మంచి ముహూర్తం దొరికిందా ఈ పీనుగలకి"

సీత తలెత్తింది ''నిజానికి మూఢం యింకా పోలేదు."

"మరి శోభనం ఎలా చేస్తున్నారు?"

''యిప్పుడూ చెయ్యకపోతే ఎలా? కొంప మునగదూ?''

''ఏం?"

"మీరు తండ్రి కాబోతున్నారు. మీ నిర్వాహకం అందరికీ తెలిసిపోయింది.''

శివరావు గుండెల్లో ఒక్కసారి అణు ప్రేలుడు జరిగి అణుధూళి గొడుగు లేచింది

దాంపత్య సౌఖ్యం స్పష్టంగా అనుభవానికి రాని తనకా ఈ ముగింపు?

